క్లుప్తంగా

సుబ్రహ్మణ్యస్వామికి అష్టోత్తర పుస్తకార్చన



పుస్తకార్చనలతో సుబ్రహ్మణ్యస్వామి

శ్రీకాకుళం:కార్తీక బహుళ షష్టి సందర్భంగా నగరంలోని గుడివీధి బలరామ క్షేత్రంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం అష్టోత్తర పుస్తకార్చన ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కాశీన వెంకటేశ్వర రావు, రమణమ్మ దంపతుల స్వీయరచనలో శ్రీకార్తికేయ వైభవం పుస్తకం, 108 పుస్తకాలతో అర్చన జరిపించామని ప్రధాన అర్చకులు పెంట కిరణ్‌శర్మ, శ్రీనివాస్‌శర్మలు తెలిపారు. కార్యక్రమంలో కె.రమణమ్మ, రెడ్డి రవికుమార్, ప్రసన్నగాయత్రీ, కె.జీవనకుమార్, దీపిక, బి.ఎల్.మూర్తి, ప్రశాంత్, వనజాక్షి, జగన్మోహిని పాల్గొన్నారు.

కూర్మనాథాలయానికి పోటెత్తిన భక్తులు



క్యూలైన్లో భక్తులు

గార: కార్తీక ఆదివారం సందర్భంగా విష్ణాలయం శ్రీకూర్మనాథాలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి క్యూలైన్లో ఉండి స్వామిని దర్శించుకున్నారు. వేకువజామున ఆలయ ప్రధానార్చకులు చామర్తి సీతారామ నృసింహాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



జాబితాను పరిశీలిస్తున్న తహసీల్దారు వెంకట్రావు

శ్రీకాకుళం రూరల్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధిలోని కల్లేపల్లి, పెద్దగణగళ్లపేట, ఇప్పిలి పరిసర ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌లను తహసీల్దారు వెంకట్రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారం-6, 7, 8 సంబంధించి ఎన్ని దరఖాస్తులు వచ్చాయో బీఎల్వోలను అడిగి తెలుసుకున్నారు. ఈయనతో పాటు ఆర్ఐ శంకర్ ఉన్నారు.


ఓవరాల్ చాంపియన్‌గా శ్రీకాకుళం వాకర్స్ క్లబ్



అవార్డు అందుకున్న శ్రీకాకుళం వాకర్స్ క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం: విజయనగరంలోని జెడ్పీ సమావేశ మందిరంలో వాకర్స్ గవర్నర్ కె.సత్యం ఆధ్వర్యంలో ఆదివారం వాకర్స్ ఇంటర్నెషనల్ సంస్థ క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పరిధిలో ఉత్తమ సామాజిక సేవలు అందించిన వాకర్స్ క్లబ్‌లకు అవార్డులు ప్రదానం చేశారు. అందులో భాగంగా శ్రీకాకుళం వాకర్స్ క్లబ్‌కు ఓవరాల్ చాంపియన్ షిప్ అవార్డు దక్కింది. శ్రీకాకుళానికి చెందిన మారుతీ, ఆదిత్య, సూర్య వాకర్స్ క్లబ్‌లకు అవార్డులు అందించారు. కార్యక్రమంలో కె.వెంకటరమణ మూర్తి, జి.గుప్త, ఎస్.జోగినాయుడు, ఎస్.సంజీవరావు, కె.మురళీ మోహన్, దేవీ ప్రసాద్, సురేష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

శ్రీకాంత్‌కు మంత్రి ధర్మాన పరామర్శ



శ్రీకాంత్‌ను పరామర్శిస్తున్న మంత్రి ధర్మాన

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ ఇటీవల తన ఇంట్లోనే కాలుజారి పడిపోవడంతో గాయపడ్డారు. దీంతో ఆయన్ని రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఆదివారం తన నివాసంలో పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మంత్రితోపాటు నాయకులు కరణం శ్రీనివాసరావు, కిల్లాన సాయి, టంకాల బాలకృష్ణ ఉన్నారు.

అర్హులందరికీ ఓటు హక్కు



రణస్థలం: తెప్పలవలసలో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న తహసీల్దార్ కిరణ్‌కుమార్

రణస్థలం: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పిస్తామని తహసీల్దార్ సనపల కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోరి కోటపాలెం, అల్లివలస, తెప్పలవలస, పాపారావుపేట, జీరుపాలెం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా 18 ఏళ్లు నిండిన యువతి, యువకులకు ఓటు హక్కు కల్పించేందుకు విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. అన్ని పార్టీల ప్రజాప్రతినిధుల ఆమోదంతోనే ఓట్లు తొలగింపు, పేరు, అడ్రస్ చేర్పులు, మార్పులు చేస్తున్నామన్నారు. ఈ నెల డిసెంబర్ 9లోగా అభ్యంతరాలుంటే గ్రామ బూత్ లెవెల్ అధికారులకు, మండల తహసీల్దార్‌ను సంప్రదించాలని కోరారు. ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జి.కె.శ్రీనివాస్, వీఆర్వోలు, బీఎల్‌ఓలు ఉన్నారు.

ముద్దాడలో..

ఎచ్చెర్ల: మండలంలోని ముద్దాడ గ్రామంలో ఆదివారం స్పెషల్ ఓటు నమోదు క్యాంపెయినింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను ప్రజల నుంచి స్వీకరించారు. ఈ నెల తొమ్మిదో తేదీ వరకు ఓటు నమోదుకు అవకాశం ఉందన్నారు. రెవెన్యూ సిబ్బంది, వైస్ ఎంపీపీ బెందు రామారావు తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా ఓటర్ల నమోదు చేపట్టాలి

జి.సిగడాం: గ్రామ స్థాయిలో నియమించిన బూత్ లెవల్ అధికారులు సమర్థవంతంగా విధులు నిర్వహించిన ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని మండల అసిస్టెంట్ రిట్నరింగ్ అధికారి, తహసీల్దార్ పప్పల వేణుగోపాలరావు సూచించారు. మండలంలోని మెట్టవలస, మద్రివలస, ఎస్‌పీఆర్‌పురం, పెంట, నాగులవలస, జి.సిగడాం, నడిమివలస గ్రామాల్లో ఓటర్ల నమోదు కార్యక్రమాలను ఆదివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న ఓటర్ల నుంచి అభ్యంతరాలు ఉంటే పరిష్కరించాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ ఎస్.నిర్మల, ఆర్ఐ రామచంద్రరావు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.



జి.సిగడాం: ఎస్‌పీఆర్‌పురంలో ఓటర్ల నమోదును పరిశీలిస్తున్న తహసీల్దార్ వేణుగోపాలరావు

పరామర్శ..



జి.సిగడాం: మహేశ్వరరావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

జి.సిగడాం: మండలంలోని దవళపేట గ్రామ సర్పంచ్ వడిశ మహేశ్వరరావు గుండెనొప్పితో బాధపడుతూ శ్రీకాకుళం కిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ ఆదివారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ శ్రీరామ్మూర్తి, చిత్తిరి మోహన్, మాడుగుల మురళీధర్ బాబా, పేడాడ శ్యామలరావు, కంచరాన రమణారావు తదితరులు ఉన్నారు.



ఎచ్చెర్ల: బొత్స ఝాన్సీలక్ష్మితో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మంత్రికి పరామర్శ..

ఎచ్చెర్ల, లావేరు: విద్యాశాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బొత్స సత్యనారాయణకు గుండె సంబంధిత శస్త్ర చికిత్స అయిన విషయం తెలుసుకుని ఎచ్చెర్ల నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం హైదరాబాద్ వెళ్లి పరామర్శించారు. మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి, బొత్స సందీప్‌ను కలిశారు. పరామర్శించిన వారిలో లుకలాపు అప్పలనాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బల్లాడ జనార్దనరెడ్డి, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి జరుగుళ్ల శంకరరావు, మీసాల జగన్, పతివాడ గురినాయుడు ఉన్నారు.

కవి కుమార్‌రాజుకు సత్కారం



కుమార్‌రాజును సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి, ప్రముఖ కవి బుర్రి కుమార్‌రాజును పొత్తూరి అన్నపూర్ణమ్మ శత జయంతి సందర్భంగా ఘనంగా ఆదివారం సత్కరించారు. గుంటూరు జిల్లా పొత్తూరులో జరిగిన కార్యక్రమంలో సాహితీ కిరణం మాస పత్రిక నిర్వాహకులు పొత్తూరి సుబ్బారావు, వి.ఎస్.ఆర్.ఎస్.సోమయాజులు సత్కరించారు. కుమార్‌రాజును సంస్థ అధ్యక్షురాలు సువ్వారి సువర్ణ, ఉపగ్రంథపాలకులు శంకరరావు తదితరులు అభినందించారు.

బీజేపీ నాయకుల విజయోత్సవం



సంబరాల్లో బీజేపీ నాయకులు

శ్రీకాకుళం న్యూకాలనీ: మధ్యప్రదేశ్, రాజస్థాన్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించడంతో ఆ పార్టీ శ్రేణులు శ్రీకాకుళంలో బాణసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర పదాధికారి, శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పైడి వేణుగోపాలం మాట్లాడుతూ.. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తమ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, నాయకులు శవ్వాన ఉమామహేశ్వరి, పి.హరికృష్ణ, వెంకటేశ్వరరావు, సీహెచ్ దుర్గారావు గాంధీ పాల్గొన్నారు.

లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు పోటీలు



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాతశ్రీకాకుళంలోని చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు టగ్ ఆఫ్ వార్ ఆటల పోటీలు జరిగాయి. 20 మంది విద్యార్థులు ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నారు. వారికి సంస్థ వ్యవస్థాపకులు ఎల్.నందికేశ్వరరావు, అతిథుల చేతుల మీదుగా బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ నిర్వాహకులు నిక్కు హరిసత్యన్నారాయణ, బి.ఎం.ఎస్.పట్నాయిక్, ప్రసాద్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా భగవద్గీత కంఠస్థ పోటీలు



చిన్మయమిషన్ నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

శ్రీకాకుళం కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానాల ధర్మప్రచార పరిషత్ శ్రీకాకుళం శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని నారాయణ తిరుమలలో ఆదివారం భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు ఉత్సాహంగా జరిగాయి. నగరంతో పాటుగా పలు దూర ప్రాంతాల నుంచి విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. 6, 7 తరగతుల విభాగంలో ప్రథమ స్థానాన్ని బాలభాను స్కూల్‌కు చెందిన ఎ.అమల, ద్వితీయ స్థానాన్ని పొన్నాడ జెడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన రేష్మా, మూడో స్థానాన్ని ఎంజేపీ స్కూల్‌కు చెందిన ఆర్.రశ్మిత దక్కించుకున్నారు. అలాగే 8, 9 తరగతులు విభాగంలో మొదటి మూడు స్థానాల్లో పి.జ్యోత్స్న (సాయి విద్యామందిర్), బి.లహరి (ఎంజేపీ స్కూల్), బి.మౌనిక (జెడ్పీహెచ్ స్కూల్, పొన్నాడ) గెలుపొందారు. 18 ఏళ్ల విభాగంలో మొదటి మూడు స్థానాలను పి.నివేద్ (సాయి విద్యామందిర్), ఎ.కృష్ణ శ్యామల (బాలభాను), వై.రిత్విక్ (సాందీపని) నిలిచారు. న్యాయనిర్ణేతలుగా బి.వేంకటలక్ష్మి, జంధ్యాల శరత్‌బాబు, కె.శ్యామసుందర్, సీహెచ్.రాధాకృష్ణ, కె.కృష్ణమూర్తి, జి.దేవరాజు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గురుగుబెల్లి శ్రీనివాసులు, ధర్మప్రచారపరిషత్తు ప్రోగ్రాం ఆర్గనైజర్ ఎం.లలితామణి, సీహెచ్ ప్రసాదరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిన్మయమిషన్ ఆధ్వర్యంలో

చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో కూడా నారాయణ తిరుమలలో భగవద్గీత జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. ఏ-విభాగంలో ఆర్.శ్రావ్య (కలామ్స్ బ్లోసమ్ స్కూలు), ఎస్.రేణుక (అమర్‌కౌముది స్కూల్), ఎ.గీతాన్విత (శ్రీవేద) నిలిచారు. బి-విభాగంలో పి.సహస్ర (విద్యాభారతి గురుకులం), బి.రోహన్ (ఇన్‌స్పైర్ స్కూల్), పి.తనూజ (శ్రీవేద), సీ-విభాగంలో ఎస్.నందిత (శార్వాణి స్కూల్), దీక్షశ్రీ (ఇన్‌స్పైర్‌స్కూల్), సీహెచ్.మధుమేఘన (శ్రీవేద), డీ-విభాగంలో టీఎస్‌ఏ షణ్ముఖశ్రీనివాస్ (గురజాడ గాయత్రి), ఎం.మాధవ మహేష్ (ఆక్స్‌ఫర్డ్ స్కూల్), పి.మౌనిక (మెహెర్ విద్యాలయం), ఈ-విభాగంలో డబ్ల్యూవీఎస్ మౌనిక(శార్వాణి), కె.సూర్య సుప్రజ (గురజాడ గాయత్రి), కె.శ్రీశిక శ్రీనిధిరాజ్ (గురజాడ గాయత్రి) నిలిచారు. కార్యక్రమంలో చిన్మయమిషన్ ప్రతినిధి స్వామి పరాత్మానంద సరస్వతి, స్వామి కృష్ణాత్మానంద సరస్వతి (తమిళనాడు), స్వామిసేవానంద సరస్వతి (విశాఖ), విశ్రాంత జడ్జి పప్పల జగన్నాథం, ఎన్.నరసింహమూర్తి, నారాయణ తిరుమల ఈవో శ్యామలరావు, శ్రీనివాస్‌శర్మ, సరుబుజ్జిలి ఎస్సై కృష్ణప్రసాద్, ఇన్‌స్పైర్ స్కూల్ డైరెక్టర్ అనంతరావు, యోగా గురువు తంగి స్వాతి, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత



అప్పన్నకు పింఛన్ అందజేస్తున్న గ్రామ వలంటీర్ వెంకటేష్

ఎచ్చెర్ల, లావేరు: లావేరు మండలంలోని బుడతవలస పంచాయతీకి చెందిన రైతు అప్పన్న రాగోలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. గ్రామ వలంటీర్ వెంకటేష్ ఆదివారం ఆస్పత్రికి వెళ్లి వృద్ధాప్య పింఛన్ అందించారు.

ఆధ్యాత్మిక ప్రసంగం



కోమలరావును సత్కరిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులోని ఉపనిషన్మందిరంలో ఆధ్యాత్మిక ప్రసంగంలో భాగంగా ఆదివారం కాశీక్షేత్రమహత్యం- మదాలసోపాఖ్యానంపై బి.కోమలరావు ప్రసంగించారు. కాశీలో మరణించిన ఎంత దుర్మార్గుడైనా శివసాయిద్యం పొందుతాడని వివరించారు. కోమలరావును ఉపషన్మందిరం సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో పైడి హరనాథరావు, బాపయ్య పంతులు, విశ్వేశ్వరరావు, బాబూరావు, కామేశ్వరరావు, డాక్టర్ సనపల నారాయణమూర్తి, నిష్టల నర్సింహమూర్తి పాల్గొన్నారు.

భోజనం వితరణ



వస్త్రదానం చేస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శాంతా కల్యాణ్ అనురాగ నిలయానికి ఆమదాలవలసకు చెందిన బి.ఎస్.అప్పారావు (రిటైర్డ్ స్టేట్ బ్యాంక్ సిబ్బంది) ఆదివారం భోజన ఏర్పాట్లు చేశారు. అలాగే రెడ్‌క్రాస్ చైర్మన్ చేతుల మీదుగా చిన్నారులకు, వృద్ధులకు సంక్రాంతి సందర్భంగా ముందుగా చీరలు, రామ్‌రాజ్ చొక్కాలు, లుంగీలు, తువ్వాలు అందచేశారు. స్టేట్ బ్యాంకు రిటైర్డు ఉద్యోగులు వి.ఎస్.పి.బ్రహ్మ, పి.వి.ఆర్.ఎం.పట్నాయిక్, ఉప్పు వీర్రాజు, ఎం.మల్లికార్జునరావు, వి.ఎస్.బి.రాజు, ఆశ్రమం వార్డెన్ ఆశ పాల్గొన్నారు.

ఘనంగా 'తెరవే' సాహితీ సమ్మేళనం



పేర్రాజును సత్కరిస్తున్న తెరవే సభ్యులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని శాంతినికేతన్ జూనియర్ కళాశాలలో తెలుగు రచయితల వేదిక (తెరవే) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 87వ నెలవారీ సాహితీ సమ్మేళనం ఆకట్టుకుంది. సంస్థ అధ్యక్షుడు ఉత్తరావల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి ఆర్.వి.రమణమూర్తి ఆధ్వర్యంలో 14 మంది కవులు సమాజహిత కవితలు చదివారు. అనంతరం ప్రముఖ రచయిత, కవి, ఉపాధ్యాయుడు కాశీపట్నం పేర్రాజును సత్కరించారు. సమ్మేళనంలో కవులు బి.మోహన్‌గాంధీ, కిమ్మి సంతోష్‌కుమార్, ఐఎన్‌డీ ప్రసాద్, డాక్టర్ పి.ఉపేంద్ర శర్మ, డి.చిరంజీవి, వి.రాజారావు, ఐ.పాపయ్య, ఎం.శ్రీనివాసరావు, నిక్కు అప్పన్న, లలితారెడ్డి, తంగి ఎర్రమ్మ ఉన్నారు.

బాబూరాజేంద్రప్రసాద్‌కు ఘన నివాళి



ఎచ్చెర్ల: లావేరులో విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న గ్రంథాలయ అధికారి



ఎచ్చెర్ల: లావేరు మండలం మురపాకలో రాజేంద్రప్రసాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గ్రంథాలయ సిబ్బంది, చిన్నారులు

ఎచ్చెర్ల క్యాంపస్: భారత మొదటి రాష్ట్రపతి, స్వాతంత్ర్య సమరయోధుడు బాబూ రాజేంద్రప్రసాద్ జయంతి కార్యక్రమాన్ని ఆదివారం ఎచ్చెర్ల మండలం ధర్మవరం గ్రంథాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు గ్రంథాలయ అధికారి మలిపెద్ది చంద్రశేఖర్‌రావు వివరించారు. గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన, చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు.

ఎచ్చెర్ల, లావేరు: లావేరు శాఖా గ్రంథాలయంలో ప్రథమ రాష్ట్రపతి బాబూరాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి గ్రంథాలయ అధికారి మురపాక శ్రీనివాసరావు పూలమాలను వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. అనంతరం పుస్తక ప్రదర్శన నిర్వహించి చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రంథాలయ సహాయకులు పి.గడ్డియ్య పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: రాజేంద్రప్రసాద్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న గ్రంథాలయాధికారి, చిన్నారులు

మురపాకలో..

మురపాక గ్రంథాలయంలో బాబూరాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి గ్రంథాలయ అధికారి రాంబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు కథల పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. గ్రంథాలయ సిబ్బంది షణ్ముఖరావు, మలిపెద్ది శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న క్లబ్ ప్రతినిధులు

శ్రీకాకుళం కల్చరల్:

అంతర్జాతీయ ఈ వేస్టు డే పోస్టర్‌ను లయన్స్ క్లబ్ సెంట్రల్ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు పొన్నాడ రవికుమార్ మాట్లాడుతూ.. పలు వ్యర్థాలు సమాజానికి ప్రమాదకరమన్నారు. వీటిని రీసైక్లింగ్ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. క్లబ్ ట్రెజరర్ శిల్లా మణికంఠ, సభ్యులు కామేష్, ఈవెంట్స్ ఆర్గనైజర్ సాయిబాబా పాల్గొన్నారు.

పిక్నిక్ సందడి



ఎచ్చెర్ల క్యాంపస్: రాళ్లపేట బీచ్‌లో సందర్శకుల సందడి

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలంలోని బొంతలకోడూరు, డి.మత్స్యలేశం గ్రామాల బీచ్‌ల్లో ఆదివారం పిక్నిక్ సందడి కనిపించింది. సమీప ప్రాంతాల నుంచి ప్రజలు బీచ్‌లకు వచ్చారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో దూర ప్రాంతాలకు వెళ్లకుండా, సమీప ప్రాంతాల్లోనే పిక్నిక్‌లు చేసుకున్నారు. సముద్ర తీరాల్లో సందడిగా గడిపారు.

గార: కార్తీక ఆదివారం సందర్భంగా మొగదాలపాడు, శ్రీకూర్మం- మత్స్యలేశం బీచ్‌లో అధిక సంఖ్యలో పర్యాటకులు సందడి చేశారు. ఏటా కార్తీక మాసంలో ఆదివారాల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఈ ప్రాంతాల్లో పిక్నిక్‌లు జరుపుకుంటారు. సాయంత్రం వేళ బీచ్‌లో స్నానాలు చేశారు. గార సీఐ ఎన్.కామేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు గస్తీ నిర్వహించారు. మెరైన్ సీఐ గోవిందరావు, సిబ్బంది పాల్గొన్నారు.



గార: మొగదాలపాడు తీరంలో పర్యాటకులు

ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి



తీరంలో పర్యటిస్తున్న ఆర్డీవో రంగయ్య, సిబ్బంది

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని పి.జి.పేట, కుందువానిపేట, రామనర్సయ్యపేట తీర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం శ్రీకాకుళం ఆర్డీవో రంగయ్యతో పాటు మండల తహసీల్దారు వెంకటరావులు పర్యటించారు. ఈ సందర్భంగా సముద్రతీరాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేస్తూ అందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు.